క్లుప్తంగా

శనీశ్వరుని దర్శనం కోసం పాదయాత్ర


రొద్దం నుంచి పావగడకు పాదయాత్ర చేస్తున్న భక్తులు

రొద్దం: మండల కేంద్రంలోని రొద్దం పెద్దాంజనేయస్వామి దేవాలయం నుంచి శ్రీరామ యువజన భక్త మండలి ఆధ్వర్యంలో దాదాపు నాలుగు వేలమంది భక్తులు పావగడ శనీశ్వరాలయానికి పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. ఆదివారం ఉదయమే అర్చకులు గిరీష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వావసునామ సంవత్సరం చైత్ర బహుళ సప్తమిని పురస్కరించుకుని పావగడలోని శనీశ్వరున్ని దర్శించుకుంటే మంచి జరుగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి పాదయాత్రను ప్రారంభించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ


అయూబ్‌ను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక

చిలమత్తూరు: హిందూపురం పట్టణంలోని 7వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ అయూబ్ శుక్రవారం జరిగిన వక్ఫ్ సవరణ చట్టం నిరసన ర్యాలీలో ప్రమాదవశాత్తూ గాయపడ్డారు. ఆస్పత్రిలో చేరిన ఆయన ఆదివారం ఇంటికి రావడంతో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కురుబ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌ఏ శివ, జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఆసిఫుల్లా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ , చంద్రశేఖర్‌రెడ్డి, సాహెరా భాను, దాదు, ఇమ్రాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వివాహితకు గాయాలు


వివాహితను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

రొద్దం: మండల పరిధిలోని ఎల్‌జీబీ నగర్ సమీపంలోని 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పావగడ – పెనుకొండ ప్రధాన రహదారిపై కారు – ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వివాహితకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలమేరకు.. ఆదివారం పెనుకొండ వైపు నుంచి భర్త నరసింహమూర్తితో కలిసి ఆర్.లోచెర్ల గ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. అయితే పావగడ వైపు నుంచి ధర్మవారానికి చెందిన ఓ వ్యక్తి కారు... బైక్ ను ఢీ కొంది. ఈ ఘటనలో వర్షిణి (25) తీవ్రంగా గాయపడింది. స్థానికులు 108 కు సమాచారం ఇచ్చారు. 108 వాహన టెక్నీషియన్ తిరుపతయ్య యువతికి ప్రాథమిక చికిత్స అనంతరం పెనుకొండ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు


మాట్లాడుతున్న డాక్టర్ జంషీర్

మడకశిర: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ జంషీర్ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదాలపై ఫైర్ ఆఫీసర్ వెంకటేసులు ఆదివారం ఫైర్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని మాపక కేంద్రంలో వివిధ విభాగాల్లో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో వివరించారు. హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, రంగన్నథ్, నాగభూషణ, రంగేష్ , రంగనాయకుల, నాగేష్, కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రవేశ పరీక్ష

అమరాపురం: మండల పరిధిలోని హలుకూరు సమీపంలో ఉన్న ఏపీ మోడల్ పాఠశాలలో సోమవారం ఆరో తగరతి ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుళపతి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్షకు తప్పక హాల్ టికెట్‌తో హాజరు కావాలని సూచించారు. పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు.


హిందూపురం: ప్రసంగిస్తున్న పాస్టర్


హిందూపురం: సీఎస్‌ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు


హిందూపురం: భక్తి గీతాలు ఆలపిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోని చర్చిల్లో ఈస్టర్ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మరణం జయించిన దేవుడు ఏసుక్రీస్తు అని పాస్టర్లు కొనియాడారు. పాపులను రక్షించేందుకు శిలువపై ప్రాణం విడిచి, తిరిగి మూడోరోజు పునరుత్థానుడైనట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తిగీతాలను ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. – సాక్షిబృందం:


సోమందేపల్లిలో ...


పెనుకొండ మండలం నాగలూరులో..


అమరాపురంలో..


పెనుకొండ: ఈస్టర్ వేడుకలో పాల్గొన్న క్రైస్తవులు


పెనుకొండ: బైబిల్ మిషన్ చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్ సుధాకర్


మడకశిర: సీఎస్‌ఐ చర్చిలో ...


అగళి: ఈస్టర్ వేడుకలో పాల్గొన్న భక్తులు

సంప్రోక్షణ పూజలు


కళాకర్షణ పూజ చేస్తున్న అర్చకులు

హిందూపురం: పట్టణంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆలయ సంప్రోక్షణ కళాకర్షణ పూజా కార్యక్రమాలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. మూలవిరాట్ సత్యనారాయణ స్వామికి గంగాభిషేకం, శివకేశవులకు పంచామృతాభిషేకం, శనీశ్వరస్వామి విగ్రహానికి తైలాభిషేకం, ఆంజనేయస్వామి కుంకుమార్చన సంప్రోక్షణ నాంది పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అమరాపురం: స్థానిక ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో ఆదివారం ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. చిత్రదుర్గం నుంచి వచ్చిన స్త్రీ వ్యాధి నిపుణురాలు జ్యోతి విజయ్‌కుమార్ 120 మంది రోగులను పరీక్షించి రూ.30 వేలు మందులను ఉచితంగా అందజేశారు. అలాగే పావగడ నుంచి వచ్చిన డాక్టర్ ఓంకార్ నాయక్ 90 మంది రోగులను పరీక్షించారు. తుమకూరు నుంచి వచ్చిన ఈఎన్‌టీ వైద్యురాలు సౌమ్య పది మంది రోగులను పరీక్షించి సూచనలు, సలహాలిచ్చారు.

ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ ఎన్నిక

హిందూపురం టౌన్: ఎస్‌ఎఫ్‌ఐ నూతన పట్టణ కమిటీని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక సీపీఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీను ఎంపిక చేశారు. కన్వీనర్‌గా అఫ్రీద్, కో కన్వీనర్‌గా అఫ్జల్, కమిటీ సభ్యులుగా అన్సర్, మోఫుజ్, సాయి, ఇస్మాయిల్, మన్సూర్, ముజ్జులను ఎంపిక చేశారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి


రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

పావగడ: రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేష్ కాంట్రాక్టర్లకు సూచించారు. తాలూకాలోని వైఎన్ హొసకోట గ్రామంలోని కాలనీలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణపు పనులకు ఆయన ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్టీ నాగరాజు, షంషుద్దీన్, ఎన్‌ఆర్ అశ్వర్థ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ పూర్తి

హిందూపురం: వేసవిలో విద్యార్థులు ఆటపాటలతో పాటు వివిధ మల్టీ యాక్టివిటీస్‌పై శిక్షణ తీసుకోవడంతో కొత్త ఆలోచనలు మెరుగు పర్చుకోవడం, డ్రాయింగ్ వంటి వాటితో విజ్ఞానం పెరుగుతుందని చౌళూరు సర్పంచ్ నంజప్ప అన్నారు. సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలేజ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్యాంపు ఆదివారం ముగిసింది. శిక్షణలో రామచంద్రాపురంలోని చౌలూరు, రామచంద్రపురం, తుంగేపల్లి కాలనీలోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన దృశ్యం

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిరరూరల్: 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చలేకపోయారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి' అని వైఎస్సార్‌సీపీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప విమర్శించారు. ఆదివారం ఆయన ఛత్రం పంచాయతీలోని ఈచలెడ్డి గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ అమలు చేయని సూపర్ సిక్స్ పథకాలు, చంద్రబాబు అబద్ధాలు, మోసాలు, ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్‌సీపీని మరింతగా బలోపేతమే లక్ష్యంగా సమష్టిగా పని చేయాలన్నారు. కష్టపడిని పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అమలు చేసి ఇంటి వద్దకే అందించిన విషయాన్ని కూడా మరోసారి గుర్తు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో వైఎస్సార్‌సీపీపై ఆరోపణలు చేయడం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు జయరాజ్, సికిందర్, మంజునాథ్, తిప్పన్న, అశ్వత్థ, రవిచంద్ర, మంజునాథ్, చౌడప్ప, ప్రేమకుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు నివాళి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మడకశిర మండలంలోని మణూరుకు చెందిన వైఎస్సార్ సీపీ యువ కార్యకర్త లక్ష్మీనరసింహ వైకుంఠ సమారాధన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పాల్గొన్నారు. లక్ష్మీనరసింహ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఉష్ణోగ్రత సమాచారం



హిందూపురం	36.0
పెనుకొండ	39.0
మడకశిర	36.0

కమ్మలవాండ్లపల్లిలో గంగమ్మ జాతర

గోరంట్ల: మండల పరిధిలోని కమ్మలవాండ్లపల్లిలో ఆదివారం గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గంగమ్మకు గ్రామస్తులు జ్యోతులను సమర్పించారు. మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డితో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర, పార్టీ సీనియర్ నాయకుడు రఘురామిరెడ్డి, బాలన్నగారిపల్లి రామకృష్ణారెడ్డి తదితరులు జాతరలో పాల్గొన్నారు.

అక్కమ్మ గార్లకు ప్రత్యేక పూజలు


అలంకరణలో అక్కమ్మ గార్లు

పావగడ: పట్టణంలోని మూడు ముఖాల నేల ప్రాంతంలో వెలసిన నల్లరాళ్ల గంగమ్మ జాతర వైభవంగా జరుగుతోంది. రెండోరోజైన ఆదివారం ఏడుగురు అక్కమ్మ గార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో ప్రాకారోత్సం నిర్వహించారు. ఈ నెల 28వ తేదీ వరకూ జాతరోత్సవాలు జరుగనున్నాయి.

ఉపాధ్యాయుల కేటాయింపు ఒకే రకంగా ఉండాలి

పెనుకొండ: పాఠశాల విద్యా సంస్కరణలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలు, బేసిక్ ప్రైమరీ పాఠశాలలపై వివక్షత చూపకూడదని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారుతి ప్రసాద్, జయకృష్ణ అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు సబ్జెక్ట్ టీచర్ల బోధన ఉండాలంటే ఎంత దూరమైనా హైస్కూల్‌కు వెళ్లాల్సి ఉందని, ఇది సరైంది కాదన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల కేటాయింపులో సమానత ఉండాలన్నారు.

కామనదుర్గ ఉపాధ్యక్షురాలిగా నాగలక్ష్మమ్మ

పావగడ: తాలూకాలోని కామనదుర్గ గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షురాలిగా నాగలక్ష్మమ్మ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి అరుణపై 2 ఓట్ల మెజారిటీతో ఆమె విజయం సాధించింది. మొత్తం 18 ఓట్లలో 7 ఓట్లు అరుణకు , 9 ఓట్లు నాగలక్ష్మమ్మకు పోలయ్యాయి. దీంతో ఉపాధ్యక్షురాలిగా నాగలక్ష్మమ్మ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చంద్రశేఖర్ ప్రకటించారు.

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

లేపాక్షి: హిందూపురం పట్టణంలోని ముక్కడిపేట పాత ఎస్సీ ప్రభుత్వ వసతి గృహంలో నిరుద్యోగ ఎస్సీ యువతులకు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్‌ఏసీ)ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ రెండు నెలలు పాటు ఉంటుందన్నారు. శిక్షణకు దరఖాస్తు చేసుకునే మహిళలు 16 నుంచి 35 సంవత్సరాలు వయసు ఉండాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రముఖ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9052901657 ద్వారా సమాచారం పొందవచ్చన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


హిందూపురం: పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు, ఉపాధ్యాయులు


గుట్టూరు జెడ్పీ స్కూల్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు


గుడిబండ జెడ్పీ స్కూల్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

హిందూపురం: విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలిచి సమాజంలో గౌరవం సంపాదించినప్పుడే గురువులకు నిజమైన ఆనందమని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. హిందూపురం మండలంలోని సంతేబిందునూరు జెడ్పీ హైస్కూల్‌లో 2009–10లో బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, మధు, గంగ, రాజేష్, శ్రీకాంత్, మూర్తి, శివ, వెంకటేష్, గోపాల్, శివ, లక్ష్మి, రమ్య, ఉష, కవిత, ఉమా, రోజా, అశ్విని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: మండల పరిధిలోని గుట్టూరు జెడ్పీ హైస్కూల్‌లో 1985 నుంచి 1990 వరకూ చదువుకున్న విద్యార్థులందరూ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. రోజంతా సంతోషంగా పాఠశాల ఆవరణంలో గడిపారు. అనంతరం పూర్వ గురువులు హనుమంతరెడ్డి, రామచంద్రను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపధ్యాయుడు నాగార్జున, పూర్వ విద్యార్థులు జనార్దన్‌రెడ్డి, సునీల్, ప్రతాప్, రవి, కిరణ్, రమణ, శైలజా, కృష్ణవేణి, ప్రసూన, భారతి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 26 ఏళ్ల తర్వాత వారంతా కలుసుకోవడంతో ఒకరి కష్ట సుఖాలను ఒకరు తెలుసుకుంటూ రోజంతా సంతోషంగా గడిపారు.


హిందూపురం పట్టణంలో కురుస్తున్న వర్షం

'పురం'లో వర్షం

హిందూపురం టౌన్: ఒక పక్క ఎండలు.. మరో పక్క ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం హిందూపురం పట్టణంలో కురిసిన వర్షం కొద్దిపాటి ఉపశమనాన్ని కలిగించింది. ఓ మోస్తారు వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.


హిందూపురం పట్టణంలో అధిక లోడ్‌తో రాళ్లను తీసుకెళ్తున్న లారీ

మరీ ఇంత నిర్లక్ష్యమా?

చిలమత్తూరు: కొందరి నిర్లక్ష్యం కారణంగా రోజూ ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు ఏకంగా ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు తీవ్రంగా గాయపడుతున్నారు. ఆర్టీఓ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నా చాలా మంది నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. అలాంటి కొన్ని ఫొటోలను 'సాక్షి' క్లిక్ మనిపించింది.


హ్యూమ్ పైప్ ఫ్యాక్టరీ సమీపంలో జేసీబీతో రోడ్డుపై విద్యుత్ స్తంభాలను ఈడ్చుకొని వెళ్తున్న దృశ్యం


544ఈ జాతీయ రహదారిపై సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న మహిళ

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220723, 9912220726